# ఇదీ ఒక త్యాగమే?

రాజు వస్తున్నాడనే సరికి సంతోషంతో వుక్కిరిబిక్కిరి అయ్యాను. అవును మరి వాడు నా ప్రాణస్నేహితుడు ఒకేచోట పెరిగినవాళ్ళం. లక్ష్మీపురంలో సూరయ్య బడిలో చదువుకొన్నాం. మా యిద్దరికీ మొదటిసారి స్నేహం ఆరంభం అయిన రోజు బాగా గుర్తు.

ఎక్కాలు రాలేదని పేముబెత్తంతో చావ గొట్టాడు. ఎండలోనుంచోబెట్టి చదివించాడు ఎక్కాలు బట్టీపెడుతూనే మెల్లగా మాట్లాడుకొన్నాం.

"ఏయ్! నిన్నెన్ని దెబ్బలు కొట్టాడు" అడిగాడు వాడు.

"ఏమో, లెక్కెట్టలేదు. సూరయ్య మాష్టారు బోడుగుండు వెధవ" అన్నాను నేను.

"అవునన్నాడు వాడు. ఇద్దరంకలిసి మరి కొన్ని తిట్టాము.

"వాణ్ణి చంపివేయాలన్నాడు రాజు" అవును'' అన్నాను నేను. ఆ ఏళ్ళోనే అయిదు ప్యాసై బందరు హైస్కూల్లోచేరాము. వాడు వాళ్ళమ్మమ్మగారింట్లో వుండేవాడు. నేను బాబాయి వాళ్ళింట్లో వుండేవాడిని. అక్కడ కూడా ఇద్దరం ఒకే బెంచీలో కూర్చునే వాళ్ళం. మా స్నేహంచూస్తే చాలామందికి ఈర్ష్యగా వుండేది, బుచ్చిలింగం బండిలో అణాపెట్టి గ్లాసు డ్రింకుకొని ఒకరి తర్వాత ఒకరు త్రాగాము.

ఎస్సెల్సీ తర్వాత రాజు తండ్రిపోయాడు. సవతితల్లి ఇక చదివించనంది.

"అవునురా, పదెకరాలున్నాయి గదా! నీకేం తక్కువని?" అడిగాను.

వాడు మాట్లాడలేదు. రాజుఅంటేమంచి వాడని మా నాన్నగారికి యిష్టం. అంతావిని రాజుకి మానాన్న నాతోపాటే చదువుచెప్పించడానికి నిశ్చయించుకొన్నారు. అప్పుడు రాజుగాడికళ్ళలోనీళ్ళు తిరిగాయి. పి యు.సి. మంచి మార్కులతో పాసయ్యాం. మా నాన్నగారు ఎంత మంచివారైనా. ఆయనంటే మాకు చచ్చేంత భయం లక్ష్మీపురం వెళ్లాం

"ఇప్పుడేం చేయాలను కొంటున్నారు?" అడిగారు ఆయన.

"బి యస్సీలో చేరుతామండీ'' అన్నాం ఇదరం.

"చచ్చు వెధవలు, మంచిమార్కులొచ్చి నపుడు బి. యస్సీ ఎందుకురా, ఊ!''అంటూ గద్దించారాయన. మేం మాట్లాడలేదు.

యరంశెట్టి శాయి
అండ్
చందు సోంబాబు

"సన్యాసులు. ఫ్యూచర్ గురించి మంచి ఐడియా కూడ లేదు. బి. ఇ. చదవండి" అన్నారు. బయటకొచ్చేక రాజు అన్నాడు. "ఒరేయ్ ఇప్పటికే ఆయన నా గురించి ఎంతో ఖర్చుచేశాడు. నా భారం యింకా చేర్చడం బావుండదు "

"ఏడిశావులేవోయ్ వెధవ్వాగుడువాగకు. అదే మీనాన్నగారుంటే చదివే వాడివికాదా?" మందలించాను. కాకినాడ ఇంజనీరింగు కాలేజీలో సీట్లు వచ్చాయి. ఒకటే రూము.

అప్పుడే నా హృదయంలో రాజు అంత చనువుగా మిత్రవింద ప్రవేశించింది. మిత్రవింద కూడ మా కమ్మవారి అమ్మాయే. లక్ష్మీపురంలో మా ఇంటికెదురుగ్గా వుండేది వాళ్ళ ఇల్లు. ఆ వూళ్ళో మగపిల్లలతో మొట్టమొదటగా కోతికొమ్మచ్చి ఆట ఆడిన ఆడపిల్ల మిత్రవింద. మిత్రవింద అక్కయ్య అరవింద. మిత్రవింద ఎంత అల్లరిపిల్లో అరవింద అంత నెమ్మదైనది. ఎప్పుడూ వాళ్ళమ్మకు ఇంట్లో పన్లు చేసిపెడ్తూవుండేది. బందరు చదువుకు వచ్చింది లగాయితులక్ష్మీపురం మహావెళితే నాలు సార్లు. అందులో మిత్రవిందతో మాట్లాడింది ఒక్కసారి. బయట వర్షం కురుస్తోంది. కిటికీలోంచి చూస్తూ కూర్చున్నాను. వెనకనుండి ఎవరో కళ్ళుమూశారు. చేతులు పట్టుకుంటే గాజులు తగిలాయి. విడిలించుకుని వెనక్కు తిరిగేను. మిత్రవింద కిలకిల నవ్వేసింది.

"ఏయ్! అదిరి పోయావే, జడుసుకున్నావా?" అంది.

ఆమె గొంతులో చాలా మార్పువుంది. ఎర్రపువ్వుల ఓణీ వేసుకుంది.

"బాగా పొడుగయిపోయావే" అంది నా వంకే చూస్తూ.

"మరి నువ్వుమాత్రం తక్కువ ఎదిగావా?"

నవ్వింది మిత్రవింద,

"మరి నీ పెళ్ళెప్పుడు?" అడిగాను.

"ఛల్, నేను చదువు కొంటున్నా తెలుసా?" అంది.

"సూరయ్య బళ్లో అయిదోక్లాసా?'' ఎగతాళిగా అన్నాను.

''అబ్బ ఎంత వేళాకోలం. నేను, అక్కయ్య మెట్రిక్ చదువుతున్నాం. చూస్తుండు నీకంటే ఎక్కువ చదువుతాను" అంది కళ్ళతో ఎక్కిరిస్తూ.

"అప్పటికి ముసలిదానివయిపోతావు"

''ఏం ఫర్వాలేదు'' అండికోపంగా

"ముసలి మొగుడిని చేసుకోవాలినువ్వు" మళ్ళీ అన్నాను!

నా చెయ్యిమీద గట్టిగా గిల్లుతూ "నరిపోయిందా?" అంది.

ఒక్కసారిగా ఆమె బుగ్గ మీద ముద్దు పెట్టుకొని "సరిపోయింది, పో" అన్నాను. "ఛీ పాడు! ఎంగిలి" అంటూ ఓణీతో బుగ్గ మీద తుడుచుకొని దూరంగా జరిగింది. గట్టిగా నవ్వాను నేను. మిత్రవింద పరుగుతో ఇంటికి వెళ్ళిపోయింది.

పి యూ సి. చదువుతుండగా తెలిసింది, మిత్రవిందకి, అరవిందకి ట్యూషను చెప్పే కుర్ర మాష్టారూ, అరవింద ప్రేమ కలాపాలు సాగించేరని అది బయట పడగానే కుర్రాడు పరారయ్యాడ నీను.

తర్వాత మిత్రవిందని కాకినాడలో చూశేను.

హోటలో కాఫీ త్రాగి బయటకొస్తుంటె "ఏమి, విన్నే," అన్న కేకకి వెనక్కి తిరిగేం.

(తరువాయి 19వ పుటలో)

## ఇదీ ఒక త్యాగమే?

( 6వ పుట తరువాయి )

ఇద్దర్కీ చెవుడొచ్చిందేంటి ఖర్మ. నాల్గుసార్లు పిలచేను." అంది మిత్రవింద. వెంటనే గుర్తు పట్టలేకపోయాను. బాగా తెల్లగా వుంది, అందంతో మెరసి పోతుంది. "అలా చూస్తానే బొమ్మని చూసినట్టు," అంది తియ్యగా "నరికావు ఫో, యింత లావెక్కి పోతే ఎలా గుర్తుం టావు." అన్నాను "అక్కడికి మహా సన్నబడినట్టు," అదే వెక్కిరింపు.

"మీ ఇద్దర్లో ఎవరికీ కాస్త మేనర్స్ కూడ లేదల్లే వుంది. మన వూరి అమ్మాయి కనబడింది, పాపం! కాసిన్ని కాఫీ తాగి ద్దాం అన్నధ్యాస కూడ లేదే మీకు," అంది మళ్ళీ అదే హోటల్లో దూరాము.

"మీ ఇద్దరి పనీ బావుందోయ్, తప్పినా, పాసయినా ఒకటిగా అఘోరిస్తున్నారు. నాకూ వుండేది లలిత అని తెలుసుగా, సూరయ్య బళ్ళో నా క్లాసు మేటు, నా క్లాసు మేటన్న మాటేగాని, పెళ్ళి చేసుకొని, పిల్లల్ని కని ఒక్కొక్కళ్ళని నా అంత చేసింది మళ్ళీ...అమ్మమ్మలా వుందిప్పుడు ...." అంది.

"రేపు నువ్వూ అంతే!"

"అ," అంది నవ్వుతూ "అది సరే, అడ్రసు రాసిస్తా, రేపాది వారంరండి, ఏం మర్చిపోతావా?" అంది మళ్ళీ నా వంక చూస్తు.

"ఛ ఛ! నిన్ను మర్చిపోవడ మేమిటి బుద్ధి తక్కువ,"

మిత్రవింద వెళ్ళిపోయింది.

చీమిడి ముక్కుతో, ఓపొట్టిగౌను, చెడ్డీ వేసుకొని కోతి కొమ్మచ్చి ఆడిన మిత్రి విందకి పరిపూర్ణ యవ్వన నిష్పత్తిలో టెర్లిన్ చీరతో, మెరిసిపోతున్న మిత్రి విందకి ఎంత వ్యత్యాసం," అనుకున్నాను,

ఆదివారం రోజు "బద్ధకంగా వుంది నువ్వెళ్ళు" అన్నాడు నన్ను.

మిత్రివింద యిల్లు పట్టుకోటానికి పెద్ద శ్రమ లేకుండానే దొరికింది.

"ఊ, ఇప్పుడు చెప్పు. ఇక్కడఏన్నాళ్ళ నుండి వున్నావు. ఏం చేస్తున్నావు అరవింద ఎక్కడుంది?" అడిగేను.

"అదో పెద్దకథ, వినగల్గితే చెబుతా?" అంది.

"క్లుప్తంగా చెబుదూ?"

"ఒన్ మినిట్" అంటు లోపలికి పోయి రెండు కప్పుల కాఫీ తీసుకొచ్చి నాకొకటిచ్చి తనోటి తీసుకొంది.

"నీకీ కథ ఎంత వరకూ తెలుసు,'' అడిగింది నవ్వుతూ.

అరవింద ... వరకు .... తెలుసు," అన్నాను ఇన్ డైరెక్టుగా.

"ఆ తర్వాత పెద్ద కథ కూడ లేదులే. తర్వాత మామయ్య ఇక్కడికి తీసుకొచ్చె శాడు. ఇది వాళ్ళ ఇల్లే. మెట్రిక్ పాస యాం. అక్కయ్య కిష్టం లేక చదువు విరమించింది. నేను బి. ఏ. ఫైనల్ యిప్పుడు అరవింద పూర్తిగా మారి పోయింది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ కూర్చుంటుంది. నాతో కూడ సరిగా మాట్లా డదు. ఏమిటో దాన్ని చూస్తే మగాళ్ళంద రిని చావ గొట్టాలనిపిస్తుంది", అంది పెది మలు బిగించి.

"అరవింద ఏది?"

అత్తయ్యతో బజారు వెళ్ళింది",

"బాగానే వుంది",

"ఏమిటి"

"కధ",

"ఉమ" అంది మూతి సున్నాలా చుడుతూ. మరీ అందంగా కనిపించిం దప్పుడు. ఆమె వంకే చూశేను.

"ఏమిటలా చూస్తున్నావు",

"నిన్నే" అన్నాను.

"అదె అడుగుతున్నా. ఎందు కలా చూస్తున్నావని",

"ఏడ్చినట్టుంది," అంది

ఏమిటి?"

"నీ జోకు",

"జోకుకాదు. నిజంగానే అంటున్నాను. ఇంత వరకు నేను చూసిన ఆడపిల్లలంద ర్లోకి నువ్వే బాగువున్నావు",

"అయితే ఏమంటావ్",

"ఒక్కసారి ... అప్పటిలా .... ముద్దు పెట్టు' అడిగేను నవ్వుతూ.

"ఏం! మా అక్కయ్యలా నేను తయా రయితే చూద్దామనా?" అంది,

"ఛా! నేనంటే అంతమంచి అభిప్రాయం వుందన్నమాట నీకు"

మిత్రవింద నవ్వింది మత్తుగా.

రాజుని ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇచ్చి అమెరికా పంపించింది. రెండుసంవత్సరాల తర్వాత వాడు వస్తున్నాడు. నన్ను వదలి వెళ్ళలేక ఎంత బాధపడ్డాడో నిజంగా. నాన్న గారి పాదాలకి నమస్కరించాడు ఆ రాత్రం తా చిన్నతనం రోజులని గుర్తుచేసు కొంటు పడుకొన్నాను, తెల్లారింది. స్టేషన్‌కు పరు గెత్తాను జీపులో, రైలు వచ్చింది.

ఫస్ట్‌క్లాసులోంచి రాజు కేకవేశాడు.

"రేయ్, రాస్కెల్ ఇటురారాఅటుచూస్తా వేంటి?"

పరుగెత్తికెళ్ళి కౌగలించుకున్నాను.

పుల్‌సూటులో చేతిలో హాండ్‌స్టిక్ చాలా హుందాగా వున్నాడు. ఇద్దరం ఇంటికి చేరు కున్నాం. నాన్నగార్కి, అమ్మగార్కి నమ స్కారం చేశాడు. ఆ సాయంత్రం స్నేహి తులందర్నీ కలిశాము.

(తరువాయి 20వ పుటలో)


ఉల్లాసమును కలిగించునది
అత్యంత సువాసనగల
తాజా మరియు
పరిమళమైనది
బాలాజీ కాఫీ
తయారుచేయువారు
శ్రీ బాలాజీ కాఫి వర్క్సు


మలకపేట కాలనీ, హైదరాబాదు 36

## ఇదీ ఒక త్యాగమే?

(19వ పుట తరువాయి)

రాత్రివెన్నెల్లో రోడ్డంట బయలుదేరాం. వాడు తిరిగిన ప్రదేశాలు అన్నీ ఇంటరెస్టుగా చెబుతున్నాడు. "వున్నట్టుండి మిత్రవింద ఏక్కడుంది?" అడిగేడు. "ఇక్కడే, ఈ వూళ్లోనే కాలేజి లెక్చరర్‌గా పనిచేస్తుంది" అన్నాను.

"ఇంకెందుకు ఆలస్యం, ఆమూడుముళ్లో నాలుగుముళ్ళో వేసేయక పోయావు" అడిగాడు.

"అసలు గొడవంతా అక్కడేవుంది." అన్నాను.

"ఏమిటి అడ్డంకి" అడిగేడు.

"మిత్రవిందకి అరవిందంటే మహా ప్రేమ. అక్కకు పెళ్ళికాకుండా తానుపెళ్లి చేసుకోదు. అరవిందకి పెళ్ళికాదు. అక్కడికి నేను శాయశక్తులా ప్రయత్నంచేశాను. ఆమె గురించి అందరికి తెలిసింది. ఏవ్వరూ ముందుకు రావడంలేదు. ఇక మా ఇద్దరి జీవితాలు ఇంతేననుకొంటున్నాను" కాస్త బాధగా చెప్పేను రాజు మాట్లాడలేదు

డాబామీద పరుపులు వేయించుకుని పడుకున్నాం. వెన్నెల విరగకాస్తుంది మరికాసేపట్లో నాకు నిద్రపట్టేసింది ఎక్కడో కుక్కల మొరుగుతు మెలకువవచ్చింది ప్రక్కన రాజులేడు. లేచికూర్చున్నాను వాడు పిట్టగోడకానుకొని సిగరెట్టు త్రాగుతున్నాడు టైం చూశాను. రెండుదాటింది.

"రేయ్ రాజూ" పిలిచేను వులిక్కిపడ్డాడు వాడు. లేచి వాడి దగ్గరకి వెళ్ళాను. "నిద్రరావడంలేదా?" వాడు నా భుజాలమీద రెండుచేతులూ వేశాడు.

"రేయ్, ఇప్పటికితట్టిందిరా, అరవిందని నేను చేసుకొంటాను - మీ కుటుంబం నాకు చేసిన సహాయానికి నా స్నేహితుడికోసం, నా చెలికాడి ఆనందంకోసం వాడిని వాడి జంటని కలపడానికిమధ్య అడ్డుతొలగించిడం కోసం అరవిందని నేనుపెళ్ళిచేసుకొంటాను. సంతోషంగా అన్నాడు.

"రాజు, నీకేం మతిపోలేదు కదా? అరవింద సంగతి తెలిసే మాట్లాడుతున్నావా?" ఆశ్చర్యంగా అడిగాను.

"పోరా బ్రదర్, నీ మాట నేను వినను. అది నాయిష్టం. సపోజ్ అరవింద నీ చెలెలయి, నేను చేసుకుంటానంటే వద్దనేవాడివా?" అన్నాడు.

"రాజు?" అన్నానుకోపంగా ఇంకేం మాట్లాడానికి తోచక.

"చూడు, నాకోసం జీవితాన్ని ఆ అమ్మాయికి అంకితంచేయడం నాకేంబావోలేదు" నాకిష్టంలేదు" అన్నాను బాధగా,

"చూడు శంకర్, ఒక్కమాట. జీవితంలో మనిషి తప్పుచేసినంతమాత్రాన వెలివెయ్యడం భావ్యంకాదురా. తప్పులు మనిషి కాకపోతే ఎవరుచేసేది? ఆలోచి చిచూడు, పైగా నువ్వే నా స్థానంతో వుంటే ఇలాచేసేవాడివికాదా?

పైగా నేను దీనికి సంతోషంతో అంగీకరిస్తున్నాను, ఇకనాకు కాబోయే భార్య గురించి నువ్వేమయినా మాట్లాడితే మర్యాదగా వుండదు అన్నాడు నవ్వుతూ.

వాడి మాటలు వింటుంటే వుక్రోషం వచ్చింది. నా మాటలు అసలులెక్కచెయ్యనందుకు నా కళ్ళవెంబడి నీటిచుక్కలు రాలాయి

"ఒరేయ్! నవ్వతా! నువ్వు...సూరయ్య మాష్టారు బోడిగుండువెధవ...."నావెళ్ళంతా గిలిగింతలా పెట్టేడు నాకు నవ్వాగలేదు.

అప్పుడే తొలికోడి కొక్కురుకో్క అని కూసింది.

"రాజు నా కోసం నువ్వింత త్యాగం చేయడం భరించలే నా బ్రదర్".

"ఏడిశావ్ లేవోయ్, ఇదీ ఓ త్యాగమే?" నవ్వాడు రాజు నన్ను కౌగలించుకొంటు. ★

---

## ప్రకటన

నర్సాపురం డి॥ మున్సబుకోర్టులో

Ep 346/1967 S C 155/1967

DHR నడపన సుబ్బారాయుడు

ఎదిరె

JDR నడపన పుల్లయ్య

షెడ్యూలు

ప॥ గో॥ జిల్లా నర్సాపురం తాలూకా పీరవాసరం సబు డి॥ లోచేరిన తిళ్లపూడి గ్రామం తాల్కూ ప్రతివాదికి హక్కుభుములు గల దిగువ ఆస్తిపై కోర్టులో 18-1-1968 వుదయం 10 గం॥ యిల్లు లగాయుతు వేలం కాబడును.

యిల్లులస్థమ్కు హద్దులు

తూర్పు : నడపన రాజారావుగారి స్థలం గ॥ 17లు

పడమర : నడపన నారాయణమూర్తిగారి స్థలం గ॥ 17లు

వుత్తరం: డిటోవారిస్థలం గ॥ 12లు

దక్షిణం: కాజ వెంకటరత్నంగారి స్థలం గ॥ 12లు

యీమధ్య చ॥గ॥ 204ల్కు సరియైన 1 చ డె మీ. 70 చ మీర్లు స్థలంలున్న యిందులోని తాటిఆకుల పూరియిల్లు ఫల వృక్షములున్న యీస్థలంలోన్కి రాకపోకలు నిమిత్తం నడపన రాజారావుగారి స్థలముకు వుత్తరం నుంచివచ్చిన సందు మార్గం హక్కుసహా

సర్కారు పాట:

వాదికిమ్మతు రూ 104

అమీనాకిమ్మతు రూ 600

Be please to consider

G Satyanarayana Murty
Vakil for DHR

నర్సాపురం
ప గో, జిల్లా
28-12-67